
## చట్టం సాహితీ లోకం
95814 19999

### మనీ మనిషివి కాకు!



మనిషి బ్రతకడానికి డబ్బు అవసరం
కానీ డబ్బు కోసమే బ్రతకడం అనవసరం!
డబ్బు కోసం పగలు రాత్రీ పరుగులెత్తడం
డబ్బే పరమావధని అనుకోవడం వ్యర్థం!

డబ్బు కాగితమే! కానీ దాని శక్తి విపరీతం
దాని మాయాజాలంలో పడకుండుట శ్రేష్టం!
మిత్రునిలా కనబడుతుంది దాని సాంగత్యం
చివరకు శత్రువుగా మారటము ఖాయం!

ఈ లోకంలో ప్రతి కార్యానికి డబ్బు అవసరం
డబ్బుకు లోకం దాసోహం అన్నమాట ఒప్పు!
ప్రేమ, ఆప్యాయతలు బంధాలకు అవసరం
డబ్బుతో బంధాలను ముడి వేయడం తప్పు!

డబ్బు మనిషిని ఎప్పటికీ గెలవకూడదు
మనిషే డబ్బుని నడిపించాలి అనునిత్యం!
ప్రేమలోనే విలువ ఉంది, డబ్బులో కాదు
దయలో దైవం ఉంటాడు, కాగితంలో కాదు!

మంచి మనసున్న చోటే మనిషికి విలువ
డబ్బు ఉన్న చోటే కాదని తెలుసుకుందాం!
మనీ ఉన్న మనిషిగా జీవించడం కన్నా
మమతలు పంచేటి మనిషిగా జీవించుదాం!

ఈ.వి.వి.ఎస్. వర ప్రసాద్
కవి, తెలుగు ఉపాధ్యాయుడు
తుని. (కాకినాడ జిల్లా)
కలం పేరు : వరశ్రీ



## చట్టం సాహితీ లోకం
95814 19999

### నేను కాలాన్ని..వి షపూరిత జలాన్ని



-గాలాన్ని,నరాలు లేని నాలుకను
-గాయాన్ని, గేయాన్ని,, అయాను
-హిత బోధనతో బోధకుడ్ని,సంహిత సుభాషితం నా మార్గం
-సంకుచిత రహిత సమాజ హితంతో సాహితీ వ్యవసాయం పై
నా దృష్టి, నా స్పృహ, స్పృష్టి,
-సాహితీ వ్యవసాయ పనిముట్లు కోసం నా పడిగాపులు,వడగాల్పులు,ఇతివృత్తం కోసం
-కాల్పుల్లో,కారుమబ్బుల్లో తూఫాన్, అతివృష్టి, అనావృష్టి ద్వారా కథ, ప్రవృత్తి కొరత
-ఆలోచన, సులోచన వున్నా దురాక్రమణ, దాడికి వ్యూహరచనకు వెదుకులాట
-సమాజవాది,మానవతావాది, ఫెమినిస్ట్, జంతు ప్రేమికుడిని అయినా అతివాద ముద్రతో నా పై వేటు
-నేను బావిలో కప్పను, తోడేలును, కప్పం కట్టలేదని శిక్ష
-సాహితీ వ్యవసాయంలో
మేడలు మిద్దెలు ఆర్జన లేకున్న, పలకరింపులు, పరామర్శలు, భరోసా ఉంది
-రుగ్మతల పురిటినొప్పుల నివారణకు, ప్రసవవేదన భరింపుకు
-ఇతివృత్తము కోసం నిరంతర ప్రవాహ నిరీక్షణ, రక్షణ
-కవి, సుకవి, రవి, మనసున్న, మానవత్వం, మేధస్సు, ప్రతిభ వున్న రచయితలకు నమస్కృతులు
కాలం ఆయనకు బలం, -వర్తమాన సమస్యల పట్ల రణం, ప్రజల వెతలు, రాతలు, ఆదరణ ఆప్యాయత గౌరవం అభిమానం కరుణ నిజాయతీ కలిగి ఉన్నారు
-ఈయన ఋణం ఎలా తీర్చుకోవాలి?? గుణం సాహిత్యానికి దళం సేవలు నిరంతరం
-నిడివిని తగ్గించగల తరాల అంతరాలు, ప్రక్కన పెట్టగలరు అసందర్భాలు
-కవులు నవకల్పనకు ఆవిష్కరణ, అనుత్పాదకతకు బహిష్కరణలు
-రేకెత్తించగలరు
ప్రజల్లో, భ్రస్త, నికృష్ట,నీచ, తుచ్చానికి తిలోదకాలు, -వర్తమాన, సమగ్ర, సమకాలీన, సమస్యలకు మాత్రలు, ఓషధాలు, మూలకాలు సాహిత్య బోధనలు
-సారం, రసం, సంసారం, శృంగారం, సంస్కారముకు, -మనసుకు, హృదయానికి, ప్రేమకు కవి వ్యాకరణం, ప్రేరణ కావాలి
-ఆశకు అంతం, గోచికి దరిద్రం పోగొట్టాలి కవి

## చట్టం సాహితీ లోకం
95814 19999

### దేముడు ఇచ్చిన వరమే కదా.



పరమాత్ముని ఆనతితో
ప్రసవవేదన పడుతు
పుడమిపైకి నినుతెచ్చి
పొత్తిళ్ళలో నినుచూసి
మాలమూత్రాదులను తుడిచి
పసిడిబొమ్మలా తయారుచేసి
రుధిరాన్ని చనుబాలుగా మార్చి ఆకలిని తీర్చే
మాతృమూర్తి పరదేవతకు ప్రతీకయే.

కఠినంగా ఉన్నా నైతికవిలువలనునేర్పి
నిరంతరం తానుకష్టపడి
నీ ఉన్నతిని చూసి ఉప్పొంగి పోయే
పితృదేవులు పరమాత్మకు ప్రతిరూపమే.


కష్టసుఖాలలో తోడునీడగా
నేను మీతో ఉన్నానని పిల్లల సంరక్షణ చేసి
కంటికి రెప్పలా నిను చూసే
తాళి కట్టిన ధర్మపత్ని దేముడిచ్చిన వరమే.

ఆకలితో వచ్చిన అన్నార్తుల ఆకలి మంటలను తీర్చు
ఆపదలో ఉన్నవారిని ఆదుకునే
కలిమిలేములు, కష్టసుఖాలను
కృష్ణ కుచేల స్నేహబంధంలా జీవితమున లభించిన
స్నేహితుడు
మానవత్వమే మాధవత్వమని సహాయం చేసే
మనుషులు లభించడం
జీవితసాఫల్యతకు ప్రతీకలే..!!
...............................

ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్
విశాఖపట్నం.

## చట్టం సాహితీ లోకం
95814 19999

### లక్ + హార్డ్ వర్క్ = సక్సెస్..!




(విజేతల చేతిలో మంగళసూత్రం)
భగవంతునిపై భారం వేయ్...కానీ
బాధ్యతలను విస్మరించకు
భవిష్యత్తును భస్మం చేసుకోకు...
దైవంపై దృష్టి ఉంచు...కానీ
ధర్మంపై దారి తప్పకు...

దైవ సంకల్పం...
మానవ ప్రయత్నం...
రెండు రథచక్రాలై తిరిగితేనే
గతుకులైనా గమ్యం చేరుతుంది
జీవితయానం విజయగాథ ఔతుంది...

అదృష్టమనే అమృతబిందువు...
కష్టమనే కర్మాగ్నితో కలిస్తేనే
అఖండ విజయమను వజ్రకిరీటం
శిరస్సుపై శివతాండవం చేస్తుంది

అమ్మా నాన్నలిద్దరు ఒక్కరైతేనే
మహిలో మనకీ...మానవ జన్మ
ఆరాధన ఆత్మవిశ్వాసం ఏకమైతేనే
ఆనందం నీ ఆత్మ బంధువౌతుంది

భక్తి అంటే...చేతులు
జోడించి కూర్చోవడం కాదు...
చెమట చుక్కలను శివుని చరణారవిందాలకర్పించడం...

ప్రార్ధన అంటే...
పెదవుల కదలిక కాదు...
కోర్కెల ఆశల చిట్టాతో
పరమాత్మతో ప్రణాళిక...!

నీవొక అడుగు వేస్తే...
నేను పదడుగులేస్తా...
నీవొక వరమడిగితే...
నేను వేయి వరాలిస్తా"
అంటోంది అదృశ్యంగా
ఓ అతీంద్రియ శక్తి...

కురుక్షేత్ర సంగ్రామంలో రథసారథియై...
హృదయాంధకారాన్ని తొలగించి
గీతామృతం గుండెల్లో నింపగా...
గాండీవం సంధించి అర్జునుడు
విజయ వీణాగానం వినిపించే...

రామ కథలో మరామనామాన్ని
రక్తనాళాల్లో నింపుకొని
సముద్రాన్ని అవలీలగా
లంఘించే హనుమంతుడు...

ఓ రైతు...దుక్కి దున్ని...
విశ్వాసంతో విత్తనాన్ని నాటి
నిబద్ధతగా నీరు కట్టి... ఆపై...
మేఘాలకు మొక్కాలి నీటిచుక్క కోసం...

ఓ విద్యార్థి...
పగలు--రాత్రి పట్టుదలతో
పుస్తకాలతో పోరాడి పరీక్ష వ్రాసి...ఆపై...
విజయానికై ఈశ్వర స్మరణ చేయాలి...

కారణం దైవకృప వీచే గాలి...
చేసే ప్రయత్నం విప్పే తెరచాప...
ఆపై ...ఈ జీవితనౌక అలల్ని
అధిగమించి ఆవలితీరం చేరుతుంది...

లౌకికంలో కర్తవ్యం...
అలౌకికంలో ఆత్మవిశ్వాసం...
ఈ రెండూ ఏకమైతేనే
మనిషి...మట్టిలో పుట్టినా...
గుడిసెల్లో ఎదిగినా...
గుడ్డిదీపాల్లో చదివినా...
మహోన్నతమైన శక్తిగా ఎదుగుతాడు...!


లక్ + హార్డ్ వర్క్ = సక్సెస్..!
ఔనిది ఓ గజి బిజి గణితం కాదు...
విజయలక్ష్మిని వరించే
విశ్వవిజేతల చేతిలో మంగళసూత్రం.!

రచన:
కవి రత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్



## చట్టం సాహితీ లోకం
95814 19999

### ఎండలు బాబోయ్ ఎండలు!




భగభగమంటూ మండుతోంది ఆ నింగి.
నిప్పుల కొలిమిలా మారింది మన భూలోకం.
పగటి వేళ బయటకు రావాలంటేనే భయం పట్టుకుంది.
నిప్పులు చెరుగుతున్నాడు ఆ భానుడు.

చెమట చుక్కలు ధారలుగా కారుతున్నాయి అనునిత్యం.
గొంతు ఎండిపోయి అల్లాడుతోంది ప్రాణం ప్రతి నిమిషం.
నీడ కోసం వెతుకుతోంది అలసిన తనువు.
మలమల మార్చుతుంది ఈ ఎండల ధాటి.

పక్షులు మూగబోయి చెట్ల నీడన చేరాయి.
చెరువులన్నీ అడుగంటి పశువులు దాహానికి అల్లాడుతున్నాయి.
ఏసీలు, కూలర్లు ఉన్నా అస్సలు సరిపోవడం లేదు.
కరెంటు కోతలతో కష్టాలు అంతా ఇంతా కాదు.

మధ్యాహ్నం రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి.
నిప్పుల గాలికి జనం బెంబేలెత్తి పోతున్నారు.
కొబ్బరి నీళ్లు, మజ్జిగలే ఇప్పుడు ప్రాణాధారం.
వడదెబ్బ తగలకుండా దూరంగా ఉండడమే మన కర్తవ్యం.

ఎప్పుడు వస్తాయో ఆ చల్లని తొలకరి వానజల్లులు.
ఉపశమనం కలిగిస్తాయా ఈ భానుడి మంటలు.
ప్రకృతిని కాపాడుకుంటేనే కదా కలుగుతుంది మనకి మేలు.
లేదంటే తప్పవు మనకు ఈ ఎండల ఘోషలు!

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ,
ఇస్రో, షార్, శ్రీహరికోట
సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా



## చట్టం సాహితీ లోకం
95814 19999

### వయస్సుని కొరుక్కుతిన్న యవ్వనం..



సఖి,
నువ్వు గుర్తుకు వచ్చినప్పుడల్లా
గుండె గదుల్లో ఓ అలజడి
చుట్టు తిప్పుకున్న గడియలు
ఓ గుర్తులు.....
నా దేహానికి కి బిగించిన తాళాలు....
మనస్సుకు లేవు సంకెళ్లు..

యవ్వనం ప్రేమ దారులు
ఉడుకు రక్తపు పరుగులు
మనసులో ఉరుకులెత్తే కోరికలు
నువ్వు కనబడితే....
కవ్వించే కోరికలు........
మదిని సెలయేరు చేస్తూ..

మదినిండ పొరలి పొంగులే
తప్పులన్ని తన్నేసే వయస్సులో
మనసు నిండా కవ్వించే భావాలే
ఉరకలెత్తే కోరికలు......
కన్నులు కాయలు కాసేల
ఎదురు చూపులు,.....

సంకెళ్లు వేయలేని మనసుకి
వయసు ఆపలేని పరుగులకి
ముడి వేయలేని బంధాలని
శాశ్వతమని భ్రమించే మనస్సుని
త్యాగం చేసే ఆలోచనలు......
వద్దులే అనుకున్న నిముషాలు.....

బంధాలు,అనుబంధాలు
మధ్య నలిగే దేహాన్ని
బంధాల త్రాసులో తూగే ఆలోచనలని
నిలువున ముక్కలు చేసిన హృదయాన్ని
చిగురులెత్తే ఇష్టాలను
సాధించే కోరికలు......

అనుభవాల రాహిత్యంలో
మదన పడే మనసులో
నిర్ణయాలను బంధాల నడుమ
వదిలేసి...
ఒంటరి ఆలోచనలు...
మదిలో రేపే అలజడులు...

సంతోష కాలాలను లెక్కించే వయస్సులో
దుఃఖాన్ని మదిలోనే ఆపేసే
అభిమానాలు
వేలెత్తి చూపే సమాజంలో
ఇష్టాలను కాల్చివేసి...
ఒంటరిగా బ్రతుకులు...
ఒడలి పోనీ ప్రేమలు....

మనసుని,వయసుతో కాటేపించి
వయస్సు ఆలోచన తప్పనిపించి
పరుగులు తీసే కోరికలు......
ప్రేమను పెడదారి పట్టించే
కాముకులు
వయస్సుని తినే కోరికలు
యవ్వన కాలాలు....

మది నుండి దూరం చేసి
వయసులోని కోరికలను చంపేసి
మనస్సు,యవ్వన కాలాన్ని మింగేసి
ఒంటరిగా ఎండిన మానులా ఉంచేసే
మారుతున్న కాలాలు...
నమ్మించే మాయమాటలు.......

//గురువు //
కార్తీక్ దుబ్బాక..
విజయవాడ..

## చట్టం సాహితీ లోకం
95814 19999

### మగమహా రాజులారా ఒక్కసారి ఆలోచించండి



ఆడవాళ్ళే నా ఓట్లు వేసేది
మగవాళ్ళు వేయటం లేదా

మరి ఆడవాళ్ళకే ఎందుకు
ఉచిత బస్సు ప్రయాణం

మగవాళ్లంటే అంత తేలికా
మగవాళ్లకు విలువ లేదా

ఆడవాళ్ళల్లో ఉద్యోగస్తులు
కోటీశ్వరులు ఉన్నారు కదా

వాళ్లకు ఎందుకు
ఉచిత బస్సు ప్రయాణం

60 సంవత్సరాలు దాటిన
వృద్ధుల కుఎందుకు ఇవ్వరు

ఇదే నా మానవత్వం అంటే
ఇదేనా ప్రజలపై మీ ప్రేమ

లక్ష రూపాయలు సంపాదించే
స్త్రీలకు ఉచిత ప్రయాణమా!

నాది కాదు నా అమ్మ మొగుడి
సొమ్ముఅన్నట్లు ఉన్నదిపాలన

వైద్య సదుపాయం కల్పించు
విద్యకు ప్రాధాన్యత ఇవ్వు

వికలాంగులు వృద్ధులకు
సౌకర్యాలు కల్పించండి

రాజకీయ స్వలాభం కోసం
పనికిమాలిన పథకాలు పెట్టి

రాష్ట్రాన్ని భ్రష్టుప పట్టించవద్దు
దివాలా తీయించవద్దు

పథకాలు అన్ని ఆడవారికే నా
మగవారు పనికిమాలిన వారా

మగవాళ్లను తెలిక చేయవద్దు
అనవసర పథకాలు వద్దు

soupati

### కళ

హృదయాన్ని స్పందింపజేసి
ఆనందాన్ని కలిగించేది కళ
కళ కళ కోసం కాదు
సమాజ హితం కోసం
ఈ కళలు రెండు రకాలు
లలిత కళలు
ఔపయోగిక కళలు
మనస్సుకు ఆహ్లాదాన్ని
కలిగించేవి లలిత కళలు
లలిత కళల పరమావధి
అలౌకిక ఆనంద ప్రాప్తి
ఆది మానవుడు తన భావాలను
ఆవేశంతో, దుఃఖంతో, సంతోషంతో
చెప్పడానికి చేసిన ప్రయత్నంలో
కవిత్వం ఆవిర్భవించి
అనంతరం క్రమ వికాశం పొందింది
కళలు మానవులకు ఉల్లాసాన్ని
కలిగించే ఏకైక సాధనాలు
జీవన పోరాటంలో
అలసి పోయిన మానవులకు
కాసేపు విశ్రాంతి నిచ్చి
మానసిక ఆనందాన్ని కలిగిస్తాయి
పూర్వ కాలం నుండి ఈనాటి వరకు
లలిత కళలు ఏదో ఒక రూపంలో
ఏదో ఒక విధంగా అనుభవిస్తూ
ప్రజలు ఆనందిస్తూనే ఉన్నారు.

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385



